


RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 236 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 14-12-2025 పేజీలు-8 | వెల: రూ. 5.00

## తిరువనంతపురంలో కాషాయ జెండా

- 101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ
- కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం
- కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన
- పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ

తిరువనంతపురం,
తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. -మిగతా 2 లో

## మెస్సీతో కలసి ఫుట్ బాల్ ఆడిన రేవంత్



### అపర్ణ మెస్సీపై సింగరేణి టీమ్ విజయం

- ఉప్పల్ స్టేడియంలో మోరుమోగిన మెస్సీ నామస్మరణం
- మనవడిని మెస్సీకి పరిచయం చేసిన సీఎం రేవంత్
- మెస్సీని కలుసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్







హైదరాబాద్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచులో అపర్ణ మెస్సీ టీమ్‌పై సీఎం రేవంత్ నేతృత్వంలోని సింగరేణి టీమ్ విజయం సాధించింది. మెస్సీ అపర్ణ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ విన్నర్, రన్నరప్ జట్లకు కప్‌లు అందించారు. కాగా, గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా శనివారం మెస్సీ హైదరాబాద్‌కు వచ్చారు. కోల్‌కతా నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మెస్సీ భారీ బందోబస్తు నడుమ విమానాశ్రయం నుంచి నేరుగా ఫలక్ నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. ఫలక్ నుమా ప్యాలెస్?లో మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్‌లో నిర్వహించిన ప్రత్యేక మీట్-అండ్-గ్రీట్ కార్యక్రమంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. -మిగతా 2 లో

## న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

- వేడుకల కోసం 3 స్టార్ హోటళ్లు, క్లబ్బులు, పబ్‌లు ముందుగానే అనుమతి తీసుకోవలి
- వేడుకల నిర్వహణలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి
- పోలీసుల మార్గదర్శకాలు జారీ




హైదరాబాద్,
న్యూఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి జనవరి 1 వరకు జరిగే వేడుకలపై ఆంక్షలు విధించారు.. వేడుకల కోసం 3 స్టార్ హోటళ్లు, క్లబ్బులు, పబ్‌లు ముందుగానే అనుమతి తీసుకోవలని పోలీసులు తెలిపారు. వేడుకల నిర్వహణలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, -మిగతా 2 లో



## హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

- కలుషితాహారం కేసులు కనిపించడం లేదా
- మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?
- సీఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం

హైదరాబాద్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి -మిగతా 2 లో

## నేడు రెండో విడత పంచాయితీ పోరు

### 3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక

- దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



హైదరాబాద్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు -మిగతా 2 లో



## ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే

- హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ
- ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,
ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్-అండ్-రన్ కేసు లో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. -మిగతా 2 లో



## పథకం పేరు మారిస్తే ప్రజలకు ఒరిగేదేంటి..?

- ఇలాంటి చర్యలతో డబ్బు ఖర్చు తప్ప మరే ఉపయోగం లేదు
- ఇది ఖరీదైన ప్రక్రియ, చాలా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుంది

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చింది. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ స్పందించారు. ఉపాధి హామీ పథకం పేరును మార్చడంవల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనం ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇలాంటి చర్యలతో డబ్బు ఖర్చు -మిగతా 2 లో

## నేడు యూపీ బీజేపీ అధ్యక్ష ఎన్నిక

### కేంద్రమంత్రి పంకజ్ చౌదరి ఏకగ్రీవమయ్యే ఛాన్స్



లక్నో
ఉత్తరప్రదేశ్ బిజెపి అధ్యక్షపదవికి ఆదివారం ఎన్నిక జరుగనుంది. అయితే ఈ ఎన్నికలో రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఆయన వెంట ఉన్నారు.ఆదివారం రోజు ఓటింగ్ జరుగుతుంది. ఆ తర్వాత కొత్త రాష్ట్ర అధ్యక్షుడి పేరును ప్రకటిస్తారు. అయితే పంకజ్ చౌదరి తప్ప మరెవరూ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో ఓటింగ్ జరిగే అవకాశం చాలా తక్కువ అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయడానికి ఆయన ఢిల్లీ నుంచి లక్నోకు వచ్చినప్పుడు ఆయనకు సాదర స్వాగతం లభించింది. -మిగతా 2 లో

## ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

- సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఆటలా?
- కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి
- బండి పిఆర్‌వో పోస్టుపై ఈటెల ఆగ్రహం



హనుమకొండ డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. -మిగతా 2 లో

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
ఆదివారం 14 డిసెంబర్ 2025

## న్యూ ఇయర్ వేడుకలకు
# అనుమతి తప్పనిసరి

మొదటి తరువాయి

ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి అని వెల్లడించారు.. పోలీసులు ప్రకటన ప్రకారం.. రాత్రి 10 గంటల తర్వాత అవుట్‌డోర్ సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదు.. ఇండోర్ కార్యక్రమాలు మాత్రమే రాత్రి 1 గంట వరకు నిర్వహించవచ్చు? మైనర్లకు ప్రవేశం నిషేధము.. డ్రగ్స్, అశ్లీల కార్యక్రమాలు, పూర్తిగా నిషేధం విధిస్తున్నారు.. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.. న్యూ ఇయర్ వేడుకలు సురక్షితంగా, క్రమబద్ధంగా జరగాలి.. నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకారించాలని పేర్కొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

మొదటి తరువాయి

దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు. ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు.

విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.

## ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే

మొదటి తరువాయి

అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

## నేడు యూపీ బీజేపీ అధ్యక్ష ఎన్నిక

మొదటి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీలందరినీ లక్నోకు పిలిపించామని, వాళ్లతో పాటు తాను కూడా వెళ్తున్నానని ఆయన చెప్పారు. యూపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గురించి అడిగినప్పుడు, అలాంటిదేమీ లేదని, తాను కేవలం సమావేశానికి వెళ్తున్నానని అన్నారు. అలాగే పార్టీ హైకమాండ్ తనకు ఏ బాధ్యత ఇచ్చినా నెరవేరుస్తానని చెప్పారు. ఆ సమయంలో ఆయనతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యూపీ ఎన్నికల పరిశీలకుడు వినోద్ తవ్డే కూడా ఉన్నారు. సీఎం యోగి ఆదిత్యనాథ్, పంకజ్ చౌదరి ఇద్దరూ కూడా గోరఖ్‌పూర్ ప్రాంతానికి చెందినవారు. పంకజ్ చౌదరి తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ నుంచి ఏడుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయన తన రాజకీయ జీవితాన్ని కౌన్సిలర్‌గా ప్రారంభించి, గోరఖ్‌పూర్ డిప్యూటీ మేయర్‌గా, ఆపై 1991లో తొలిసారి పార్లమెంటు సభ్యుడయ్యారు. యోగి ఆదిత్యనాథ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నాటి నుంచి కూడా ఈ ప్రాంత రాజకీయాల్లో పంకజ్ చౌదరి ఆయనకు ప్రత్యర్థిగా ఉన్నారు. పంకజ్ చౌదరి బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎదగడం ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో యోగి అధికారానికి కళ్లెం వేయడంగా భావిస్తున్నారు. పంకజ్ చౌదరిని బీజేపీ కేంద్ర నాయకత్వానికి ప్రతినిధిగా పలువురు రాజకీయ విశ్లేషకులు పరిగణిస్తున్నారు.

## పథకం పేరు మారిస్తే ప్రజలకు ఒరిగేదేంటి..?

మొదటి తరువాయి

తప్ప మరే ఉపయోగం లేదని విమర్శించారు. వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా పల్లెప్రాంత పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం కోసం ఎన్నో ఏళ్లుగా అమలు చేస్తున్న ఈ పథకానికి ఇప్పుడు పేరు మార్చాల్సిన అవసరం ఏమిటో తనకు అర్థం కావడం లేదని అన్నారు. పథకం పేరు మార్చితే.. దానికి సంబంధించిన అన్ని కార్యాలయాలు, వస్తువులపై ఇప్పటికే ముద్రించిన పేర్లను మార్చాల్సి వస్తుందని ప్రియాంకాగాంధీ అన్నారు.

ఇది ఖరీదైన ప్రక్రియ అని, చాలా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆమె చెప్పారు. కాగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మారుస్తూ శుక్రవారం కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది.

# మెస్సీతో కలసి ఫుట్ బాల్ ఆడిన రేవంత్

మొదటి తరువాయి

మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా మీట్ అండ్ గ్రీట్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మెస్సీని కలిశారు. ఈ కార్యక్రమం తర్వాత మెస్సీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. మెస్సీ అపర్ణ, రేవంత్ సింగరేణి జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ మ్యాచును తిలకించారు. మ్యాచ్ 18వ నిమిషంలో గ్రౌండ్‌లోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చి రాగానే గోల్ కొట్టి అలరించారు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పెనాల్టీ షూటౌట్‌లో కూడా గోల్ కొట్టారు. పెనాల్టీ షూటౌట్‌లో మెస్సీ కూడా రెండు గోల్స్ కొట్టి అలరించారు. మ్యాచ్ ముగిశాక గ్రౌండ్ లోకి దిగిన మెస్సీ సీఎం రేవంత్ తో పాటు ఆటగాళ్లతో సరదాగా కాసేపు ఆట ఆడారు. సీఎం రేవంత్ తన మనువడిని గ్రౌండ్‌లోకి తీసుకొచ్చి మెస్సీకి పరిచయం చేశారు. రేవంత్ మనువడితో మెస్సీ కాసేపు ఫుట్‌బాల్ ఆడారు. అనంతరం తన




మనువడితో కలిసి సీఎం రేవంత్ మెస్సీతో ఫొటో దిగారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. మ్యాచ్ అనంతరం అతడితో కలిసి ఫొటో దిగారు. ఇక, తన కోసం వచ్చిన ప్రేక్షకులకు స్టేడియం చుట్టూ తిరుగుతూ మెస్సీ అభివాదం చేశారు. దీంతో ఉప్పల్ స్టేడియం మొత్తం మెస్సీ నామస్మరణతో మోరుమోగిపోయింది. మొత్తానికి మెస్సీ హైదరాబాద్ పర్యటన విజయవంతంగా ముగిసింది.

# తిరువనంతపురంలో కాషాయ జెండా

మొదటి తరువాయి

తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు




ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

# నేడు రెండో విడత పంచాయితీ పోరు

మొదటి తరువాయి

సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ పక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు.

తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం



చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేశాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.

# ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

మొదటి తరువాయి

పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై ఈటల రాజేందర్



సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని... తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. అయితే వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు .

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







## డాన్ బాస్కో విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలి రెక్టర్ ఫాదర్ బాలశౌరి

**నల్లగొండ, డిసెంబర్ 13 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** నల్లగొండ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి డాన్ బాస్కో అకాడమీ నందు ఆదివారం రోజు 2011- 2024 వరకు చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ డెలికేట్ ఫర్ ఫాస్ట్ పీపుల్స్ బిల్డర్ బాలస్వామి మాట్లాడుతూ డాన్ బాస్కో విద్యాసంస్థల నందు చదివి వెళ్లిపోయిన ఇంత మంది విద్యార్థులు మళ్ళీ ఇక్కడ కలుసుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని ఒకసారి డాన్ బాస్కో లో చదివిన విద్యార్థి అనుబంధం జీవించినంత కాలం కొనసాగుతుందని మీరు ఇక్కడ పొందిన జ్ఞానాన్ని మరి కొంతమందికి పంచాలని అందుకు మీ సహాయ సహకారాలు కూడా అవసరం ఉంటాయని మీరు చేసే సహాయం మరి కొంత మందికి ఉపయోగపడుతుందని మీరు పూర్వం చదివిన పాఠశాలలో మీరు ఎప్పుడైనా వచ్చి సందర్శించవచ్చని మీకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని డాన్ బాస్కో లో చదివిన ప్రతి విద్యార్థి సమాజ సేవలో నిమగ్నమై ఉండాలని అప్పుడే డాన్ బాస్కో కన్న కలలు సహకారం అవుతాయని తెలిపారు రెక్టర్ ఫాదర్ బాలశౌరి మాట్లాడుతూ విద్యార్థులను కేవలం విద్యలోనే కాకుండా క్రీడలు ,సాంస్కృతిక కార్యక్రమాలు, లైఫ్ స్కిల్స్ జీవిత వికాసానికి తోడ్పడే విధంగా అన్ని వసతులతో కూడినటువంటి సంస్థలను ఏర్పాటు చేసి సమాజంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానానికి చేర్చిన ఘనత డాన్ బాస్కో సంస్థలదని తెలిపారు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమను ఉన్నత స్థానంలో ఉంచినటువంటి విద్యాసంస్థలకు సధారణ పడి ఉంటామని పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఫాదర్ రాయప్ప ,ఫాదర్ ప్రతాప్, ఫాదర్ ప్రవీణ్, ఫాదర్ యోహాన్, కోఆర్డినేటర్ సైదులు , సునీత, వీణా రెడ్డి పూర్వ ఉపాధ్యాయులు పర్వీన్, ఎండి ఆసిఫ్, జోసఫ్,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగ్ధంపూర్ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం



**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ముగ్ధంపూర్ గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన మాదాసు సినమ్మ, ఉప సర్పంచ్‌గా ఎన్నికైన కూకట్ల రమేష్‌లను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పనిచేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బీజేపీ నాయకులు మాదాసు శివరామకృష్ణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కొత్త నాయకత్వాన్ని అభినందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలపై ఆశాభావం వ్యక్తం చేశారు.






# నాగర్ కర్నూల్‌లో రెండవ విడత పోలింగ్‌కు కట్టుదిట్టమైన బందోబస్తు



**నాగర్ కర్నూల్,డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రేపు జరగనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అదనపు ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు స్వయంగా బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించి, పోలీసు సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చారు.జిల్లా వ్యాప్తంగా 900 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. రెండవ విడత పోలింగ్ కొల్లాపూర్, కోడేరు, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, నాగర్ కర్నూల్, బిజినపల్లి, తిమ్మాజిపేట మండల పరిధిలోని 151 గ్రామాల్లో జరగనుంది. వీటిలో 42 గ్రామపంచాయతీలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి, అక్కడ ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.“ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా పోలీసులు అంకితభావంతో పనిచేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నాం” అని అదనపు ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# రెండో విడత పోలింగ్ ఏర్పాట్ల పరిశీలన





**నాగర్ కర్నూల్, డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఆయన సందర్శించి, ఏర్పాట్ల తీరుతెన్నులను పరిశీలించారు.తిమ్మాజీపేట మండల కేంద్రంలోని గుడ్ షెఫర్డ్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామాగ్రిని విడిగా గుర్తించి సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు బందోబస్తు నిర్వహించేందుకు నియమించిన పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కూడా తనిఖీ చేశారు.బ్యాలెట్ పత్రాలను అత్యంత జాగ్రత్తగా తనిఖీ చేసి ప్యాకింగ్ చేయాలని, పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత ఓటింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను మరోసారి నిర్ధారించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల విధులకు హాజరు కాకుండా ఎవరైనా సిబ్బంది అనధికారికంగా గైర్హాజరైనట్లయితే వెంటనే వారి పేర్లను సస్పెన్షన్‌కు సిఫారసు చేయాలని డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు హాజరయ్యారా లేదా అని ఆయన ఆరా తీశారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు వంటి కీలక పోలింగ్ సామాగ్రి తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసు బందోబస్తు ఉండాలని స్పష్టం చేశారు.తిమ్మాజీపేట మండల పరిధిలోని అవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని కూడా కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భనలో జిల్లా కలెక్టర్‌తో పాటు మండల ప్రత్యేక అధికారి డీఈఓ రమేష్ కుమార్, స్థానిక మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అరబిందో సొసైటీ వార్షిక సమావేశం

**కరీంనగర్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల శ్రీ అరబిందో సొసైటీల 29వ వార్షిక సమావేశాలు హైదరాబాద్‌లో డిసెంబర్ 13, 14 తేదీల్లో జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు కరీంనగర్ శ్రీ అరబిందో సొసైటీ అధ్యక్షుడు కోల అన్నారెడ్డి, కార్యదర్శి ఉప్పల రామేశం, ట్రెజరర్ సబ్బని లక్ష్మీనారాయణ, సభ్యురాలు జె. ఉమామహేశ్వరి, సుల్తానాబాద్‌కు చెందిన వెంగల ఓదెలు, దుర్శేటి రామాంజనేయ చారి ప్రతినిధులుగా హాజరయ్యారు. రెండు రాష్ట్రాల నుండి కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, సిద్దిపేట, నల్లగొండ, హైదరాబాద్, ఏలూరు, తిరుపతి, భీమవరం, తెనాలి, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. ములుగు శ్రీనివాస్




అధ్యక్షతన జరిగిన సభల్లో శ్రీ అరబిందో సాహిత్యం, జీవితం, ధ్యానం, సమగ్ర యోగంపై ప్రసంగాలు జరిగాయి. ఆధ్యాత్మికతను జీవనానికి పునాదిగా చేసుకోవాలని, మారుతున్న ప్రపంచానికి శ్రీ అరబిందో, మదర్ కృషి మార్గదర్శకమని వక్తలు పేర్కొన్నారు. పాండిచ్చేరిలో ఆశ్రమం, ఆరోవిల్లె ప్రపంచ పట్టణం, విద్యా -వైద్య కేంద్రాలు వంటి కార్యక్రమాలను వివరించారు. తెలుగు రాష్ట్రాల్లో సొసైటీ కార్యకలాపాలపై ములుగు శ్రీనివాస్, వరిగొండ కాంతరావు, సూర్యనారాయణ, విజయకుమార్, సంపూర్ణ వివరించారు. మొదటి రోజు సమావేశం బేగంపేటలోని తెలంగాణ టూరిజం ప్లాజాలో విజయవంతంగా జరిగింది. రెండవ రోజు సమావేశం ముషీరాబాద్ బ్రాంచ్‌లో జరగనుంది. సభ్యులు ఈ సమావేశం విజయవంతమైందని ఆనందం వ్యక్తం చేశారు.

# ఎన్నికల డ్యూటీలో అప్రమత్తంగా ఉండాలని సూచనలు






**పెద్దపల్లి, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రేపు ధర్మారం మండలంలో జరగబోయే రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు.ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని ఆయన హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో కఠిన చర్యలు తీసుకోవాలని, 100 మీటర్ల లోపల సెల్‌ఫోన్లు, ఇంక్ బాటిల్స్, ఇతర వస్తువులు అనుమతించరాదని స్పష్టం చేశారు. సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, మొబైల్ రూట్ టీమ్‌లు వెంటనే స్పందించాలన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏసీపీ జి. కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, సీఐ ప్రసాద్ రావు, ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు భారీ భద్రత



**పాలకుర్తి, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండలంలో రెండవ విడత పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. బసంతనగర్ వర్కర్స్ క్లబ్ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో పెద్దపల్లి డీసీపీ భూక్యా రామ్ రెడ్డి పోలింగ్ విధుల్లో పాల్గొనే పోలీసులకు సూచనలు చేశారు. మండలంలోని 16 గ్రామపంచాయతీల 156 వార్డుల్లో ఎన్నికలు జరుగుతున్నందున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండడంతో ప్రజలు నలుగురికి మించి గుమికూడకుండా చూడాలని, అనుమానాస్పదంగా కనిపించే వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు 500 మీటర్ల పరిధిలో ఎవరూ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ పురుషోత్తం, ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్ రావు, ఎస్సై నూతి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి కేంద్రాల పరిశీలన



**సిద్దిపేట, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బెజ్జంకి మండలంలోని సత్యసాయి గురుకుల విద్యానికేతన్, చిన్నకోడూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం, సిద్దిపేట రూరల్ మండల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎన్నికల విధులకు నియమించిన అధికారులు తప్పనిసరిగా కేంద్రాల్లో రిపోర్ట్ చేయాలని, గైర్హాజరు అయితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సిబ్బందికి లంచ్ ఏర్పాట్లు సరిగా లేవని అసహనం వ్యక్తం చేస్తూ, ఎవరికి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్, పేపర్లు అన్నీ తనిఖీ చేసిన తర్వాతే జోనల్ అధికారులతో కలిసి గ్రామాలకు వెళ్లాలని సూచించారు. ఉదయం 6 గంటలకు సిద్ధం చేసి 7 గంటలకు ఓటింగ్ ప్రారంభించాలని, మధ్యాహ్నం 1 వరకు కొనసాగించాలని, లైన్‌లో ఉన్నవారికి మాత్రమే ఓటు వేసే అవకాశం ఇవ్వాలని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, పోలింగ్ కేంద్రాల్లో ఫోన్ వాడకూడదని స్పష్టం చేశారు.పోలింగ్ కేంద్రాల్లో భోజనం, ఇతర సదుపాయాలు కల్పించాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో రామ్మూర్తి, జెడ్పీ సీఈఓ రమేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఎంపీడీవోలు, తాసిల్దార్లు పాల్గొన్నారు.

# కాసులపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం



**పెద్దపల్లి, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాసులపల్లి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శివాల శ్రీనివాస్ శనివారం గ్రామంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రజల శ్రేయస్సు కోసం బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తోందని, గత బీఆర్ఎస్ పాలనలో పథకాల అమలులో లోపాలు ఉన్నాయని శ్రీనివాస్ విమర్శించారు. సర్పంచ్‌గా గెలిస్తే ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, చదువుకున్న యువతకు స్థానిక పరిశ్రమల్లో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఐదేళ్లలో కాసులపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.

# నేడే పంచాయతీ పోరు

**పాలకుర్తి, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాలకుర్తి మండలంలో ఆదివారం రెండవ విడత పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.




ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఒక గంట తర్వాత బూత్‌లో ఎంత మంది ఓటర్లు ఉంటే వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తారు.మండలంలోని 16 గ్రామపంచాయతీల 156 వార్డుల్లో మొత్తం 28,118 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం తర్వాత ఓట్ల లెక్కింపు జరిపి సర్పంచ్ అభ్యర్థిని ప్రకటిస్తారు. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా ఇదే రోజు జరుగుతుందని ఎంపీడీఓ శశికళ తెలిపారు.

# హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్ ప్రచారం

**హుజూరాబాద్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఈటల రాజేందర్, సర్పంచ్ అభ్యర్థి రేణికుంట్ల శ్యామల కుమార్‌కు మద్దతు తెలుపుతూ ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. వార్డు సభ్యులను కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆనాడు మంత్రిగా ఉన్నప్పుడు



గ్రామ అభివృద్ధికి కృషి చేశానని, నాయకులందరూ ఏకాభిప్రాయంతో అభ్యర్థిని ఎంపిక చేసినందుకు అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.తరువాత బుజునూరు గ్రామంలో జరిగిన ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి రాములు రమేష్‌కు మద్దతు తెలుపుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ప్రజాస్వామ్యం ధర్మం, న్యాయం ఇష్టపడే ప్రజలు చిల్లర వేషాలను తిరస్కరిస్తారని, ఐక్యతతో కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.గ్రామ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

**హుస్నాబాద్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ ప్రజాస్వామ్యానికి ఓటు పునాదని పేర్కొన్నారు.



ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, శతశాతం ఓటింగ్ సాధించేందుకు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రలోభాలకు లోను కాకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని ఆయన కోరారు. గతంలో సంకల్ప సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో యువత, మహిళా సంఘాలకు ఓటర్ చైతన్యంపై సైకిల్ యాత్ర నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జేరిపోతుల రవీందర్, చొప్పరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గో వంశ రక్షణ సమితి సమావేశం




**మంచిర్యాల, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గో వంశ రక్షణ సంవర్ధన సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర గోరక్ష సంపర్క ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణ పాల్గొన్నారు.గోమాతను జాతీయ ప్రాణిగా గుర్తించాలని, అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ప్రతి రైతు గోదారిత వ్యవసాయం చేపట్టి మానవాళిని వ్యాధుల నుండి కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి మండల కేంద్రంలో గోచర భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా కొనసాగుతున్న గోవధశాలలను మూసివేయాలని, 1977 గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి వేముల రమేష్, జిల్లా గోరక్ష ప్రముఖ దూట రాజసమయ్య, నారాయణ, సంతోష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ పరీక్ష కేంద్రాల తనిఖీ



**కరీంనగర్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష జరుగుతున్న కరీంనగర్ భగవతి పాఠశాలలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును, అందించిన సౌకర్యాలను పరిశీలించి, ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# పంబా అరట్టు ఉత్సవం ఘనంగా



**హుస్నాబాద్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ పట్టణంలో పంబా అరట్టు ఉత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప దేవస్థానం నుండి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లి ఎల్లమ్మ చెరువులో ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం తిరిగి దేవాలయంలో పునఃప్రవేశం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఆకుల వెంకట్, గౌరవ అధ్యక్షులు సుద్దాల చంద్రయ్యతో పాటు సురేందర్ రెడ్డి, శివరామ్, సంపత్, నవీన్, ప్రవీణ్, శ్రీకాంత్, కోకంటి రవి, ఒగ్గోజు సదానందం, ఒగ్గోజు వెంకన్న, మాటూరి గోపి, నర్సింగ్, వంగ రాజిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు పోలోజు భానుమూర్తి, రామక పవన్ శర్మ, నాయకులు, గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ, వాల సుప్రజ నవీన్, వలపు రాజు, పున్న సధి మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల సిమెంట్ ఫ్యాక్టరీ సందర్శన

**పెద్దపల్లి, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థులు బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీని సందర్శించారు. సిమెంట్ తయారీ ప్రక్రియను మొదటి దశ నుంచి చివరి దశ వరకు ప్రత్యక్షంగా పరిశీలించి, ముడి సరుకులు, వాటి వినియోగం, తయారీ విధానాన్ని ప్రాక్టికల్‌గా తెలుసుకున్నారు. ఫ్యాక్టరీ ఉద్యోగులు ప్రతి దశను విద్యార్థులకు వివరించి, నమూనాలను చూపించారు. సేఫ్టీ నియమాలను పాటిస్తూ, సేఫ్టీ కిట్ ధరింపజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా ప్రశ్నలు అడిగి, సిమెంట్ తయారీపై మంచి పరిజ్ఞానం సంపాదించారు. ఈ సందర్శనలో వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, సైన్స్ టీచర్ సదయ్య, పీటీ మంజుల విద్యార్థులతో పాటు ఉన్నారు. ఇలాంటి విద్యా కార్యక్రమానికి అవకాశం కల్పించినందుకు కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్‌కు, అలాగే అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విద్యా సందర్శనలు జరగాలని కోరుకున్నారు.

# బల్మూరులో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

**బల్మూర్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**



బల్మూర్ మండలం తొడలగడ్డ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం నిర్వహించింది. గ్రామ సర్పంచ్ అభ్యర్థి విజయానికి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బల్మూర్ మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అభ్యర్థి సంగీత నిరంజన్ యాదవ్‌కు మద్దతు తెలుపుతూ గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు.

# మొలంగూర్‌లో బీజేపీ అభ్యర్థిపై దాడి ఘటన



**శంకరపట్నం, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మొలంగూర్ గ్రామంలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థి దండు కొమురయ్యపై శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటనపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం రోజున కొమురయ్యను పరామర్శించిన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, తెనుగు వాడలో ఒక వ్యక్తిని పరామర్శించి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు కారంపొడి చల్లి, పిడిగుద్దులతో విచక్షణారహితంగా దాడి చేశారని వివరించారు. ఈ దాడిలో కొమురయ్య తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో పడిపోవడంతో స్థానికులు 100 నంబర్‌కు సమాచారం అందించి, అనంతరం 108 వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ప్రత్యర్థులు ఎదుర్కోలేకనే ఈ దాడికి పాల్పడ్డారని గ్రామంలో చర్చ జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. దాడి చేసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ నాయకుల, కార్యకర్తల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడుల సంస్కృతి మంచిది కాదని, వారిని ప్రోత్సహించే పార్టీలకు ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల నాయకులు, కార్యకర్తలు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సుడా కమర్షియల్ బిల్డింగ్, ఐడీఎస్ఎంటి పనుల పరిశీలన



**కరీంనగర్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సుడా కమర్షియల్ బిల్డింగ్, ఐడీఎస్ఎంటి పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరిశీలించారు. సంక్రాంతి నాటికి ఐడీఎస్ఎంటి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కమర్షియల్ బిల్డింగ్ పనులను వేగవంతం చేసి మార్చి వరకు మొదటి దశ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో డిఈఈ రాజేంద్ర ప్రసాద్, కాంట్రాక్టర్లు ఉమేందర్ రావు, చిందం శ్రీనివాస్, అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

## తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కోట్ల కాశిరావు, పూజరి రమేశ ఎన్నిక

**ఎల్బీ నగర్, డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**




ఎల్‌బీ నగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో జరిగిన తపస్ రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశంలో కొత్త జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో కోట్ల కాశిరావు, పూజరి రమేశ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా కర్రే జనార్ధన్, చంద్రం వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు, రాష్ట్ర బాధ్యులు శ్రీహరి కృష్ణ, యుగంధర్ రెడ్డి, విద్యావతి, మహిళా కన్వీనర్ వనం సుమారంజిత హాజరయ్యారు. జిల్లా బాధ్యులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు, మహిళా కార్యకర్తలు పాల్గొని ఎన్నికల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్తగా ఎన్నికైన నాయకత్వం జిల్లా తపస్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

## గో సంరక్షణకు ప్రతి ఒక్కరి కృషి అవసరం

**షాద్‌నగర్, డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



షాద్‌నగర్ బాలాజీ టౌన్‌షిప్‌కు చెందిన మన్నవ సాంబశివరావు, మన్నవ వెంకటరమణ, మన్నవ నాగరాజు, మన్నవ రాజేష్ గో సంరక్షణలో తమ వంతు బాధ్యతగా ముందుకు వచ్చారు. చౌడమ్మగుట్ట శ్రీకృష్ణ గోశాలకు శనివారం ఒక ట్రాక్టర్ లోడు గడ్డి దానం చేసి మూగజీవాల ఆకలి తీర్చారు. గోవులను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని, వాటి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మన్నవ సాంబశివరావు పేర్కొన్నారు. గోవుల ఆకలి తీర్చేందుకు పశుగ్రాసం అందజేయడం ద్వారా గోశాల సేవలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ మన్నవ సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్యతో పాటు పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్




**పెద్దపల్లి, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణలో బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీసీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల కోసం ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ శనివారం ఎంపీల ఇళ్ల ఎదుట నిరసన చేపట్టారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాగరుషి అరుణ్ కుమార్, జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం, తాళ్ళ మనోజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలుగా నమ్మించి మోసం చేసిందని మండిపడ్డారు. తమ ఉద్యమం ఆరంభం మాత్రమేనని, జనవరి 10న పెద్ద ఎత్తున ఎంపీల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రతీ ఎన్నికలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన హామీలు అమలు కాలేదని వారు విమర్శించారు.

# మార్షల్ దుర్గం నగేష్‌కు అంతర్జాతీయ గౌరవం




**గోదావరిఖని/చెన్నై, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త మార్షల్ దుర్గం నగేష్ నాగేశ్వరరావుకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆయనకు డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. చెన్నైలో జరిగిన యూనివర్సిటీ వార్షిక కాన్వొకేషన్‌లో వ్యవస్థాపకుడు, ఛైర్మన్ డా. పి. మాన్యువెల్ చేతుల మీదుగా నగేష్ ఈ గౌరవాన్ని అందుకున్నారు. విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం, హక్కుల సాధన, సామాజిక న్యాయం వంటి రంగాల్లో ఆయన గత 20 ఏళ్లుగా చేస్తున్న నిరంతర సేవను యూనివర్సిటీ బోర్డు సభ్యులు ప్రశంసించారు. ఈ సందర్భంగా దుర్గం నగేష్ మాట్లాడుతూ, ఈ గౌరవం తనకే కాకుండా సమాజ మార్పు కోసం శ్రమిస్తున్న ప్రతి సేవాకారునికి లభించిన గుర్తింపని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, భార్య ప్రమీల, సమతా ఫౌండేషన్ సభ్యులు, అలాగే యూనివర్సిటీ వ్యవస్థాపకులు, డాక్టర్ మహమ్మద్ ఆరిఫ్ ఉద్దీన్ అందించిన అండకు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవకు లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు ఆయన సేవా ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. పలువురు ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవకులు ఆయనను అభినందించారు.

# సిద్దిపేటలో రెండో విడత ఎన్నికల సందర్భంగా సెలవు



**సిద్దిపేట, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలో డిసెంబర్ 14న జరగనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా సంబంధిత మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. హైమావతి తెలిపారు. అక్కన్నపేట్, భూంపల్లి, బెజ్జంకి, చిన్నకోడూర్, దుబ్బాక, మిర్దొడ్డి, నంగునూరు, నారాయణరావుపేట్, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్, తొగుట మండలాల పరిధిలోని గ్రామాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కొనసాగుతుందని, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆమె పేర్కొన్నారు.

# కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం ఏర్పాట్ల పరిశీలన




**సిద్దిపేట, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం ఈ నెల 14వ తేదీ ఉదయం 10:45 గంటలకు జరగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. తోటబావి ప్రాంతంలోని కళ్యాణ మండపంలో డెకరేషన్, వీఐపీ సిట్టింగ్, సామాన్య భక్తులకు కుర్చీలు, మీడియా గ్యాలరీ, బారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించి, అన్ని పనులు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు తాగునీటి వసతి, నిరంతర విద్యుత్ సరఫరా, మైక్ సిస్టమ్ సక్రమంగా పనిచేయాలని సూచించారు. ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తోపులాటలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి వసతి, బయట మరుగుదొడ్ల పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. గ్రామపంచాయతీ, ఆలయ, కాంట్రాక్టు కార్మికులు సమన్వయంతో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.తరువాత 50 పడకల అతిథి గృహ సముదాయ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు ఆశించిన స్థాయిలో వేగంగా జరగకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిసిటీ కనెక్షన్, వాటర్ సప్లై, పెయింటింగ్, డోర్స్, విండోస్ వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అధికారుల సమన్వయంతో అతిథి గృహ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు.

## కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లిలో నేడే ,పోలింగ్..














-ఎన్నికలకు సర్వం సిద్ధం..!
-ఎలాంటి భయం లేకుండా ఓటు వేయండి : పోలీసులు..
-ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు..

**కడ్తాల్, డిసెంబర్ 13 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
రంగారెడ్డి జిల్లాలోని రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు జిల్లా, మండల అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. పకడ్బందీగా ఎన్నికల నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల అధికారులు, పోలీసు అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో మూడు మండలాలు కడ్తాల్ మండలం( 20 ), ఆమన గల్లు మండలం ( 12 ) , తలకొండపల్లి మండలం( 29 ) గ్రామ పంచాయితీలలో నేడు జరగబోయే ఎన్నికల నిర్వహణకు సిబ్బంది గ్రామాలకు తరలి వెళ్లారు. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే సిబ్బంది ఆర్వోలు, పిఓలు, ఓపీవోలను కేటాయించారు. పంచాయితీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులు సిబ్బందికి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రంకు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లు మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు.ఎక్కడైనా ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని అధికారులు సూచించారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు లైటింగ్ ప్రదేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. సమస్యత్మక ప్రాంతాలను గుర్తించిన పోలీసులు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ జరిగే అన్ని గ్రామాలలో 144 సెక్షన్ కొనసాగుతుందని చట్టాన్ని ఎవరైన అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

## జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెల్దండ, డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెల్దండ మండలం పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన 10 టీవీ జర్నలిస్ట్ బూత్కూరి మల్లేష్ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ దుర్ఘటనతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ నేపథ్యంలో సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు ఆ కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.భాస్కరరావు అనుచరులు, మాజీ సర్పంచ్ సూగూరు సాయి కుమార్ మృతుడైన మల్లేష్ భార్య స్వాతికి ఈ మొత్తాన్ని నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు మల్లేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.మృతుడైన బూత్కూరి మల్లేష్ స్థానిక మీడియా రంగంలో చురుకుగా పనిచేస్తూ, ప్రజల సమస్యలను బయట పెట్టడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన అకాల మరణంతో కుటుంబం ఆర్థికంగా కష్టాల్లో పడటంతో, సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు తక్షణమే స్పందించి సహాయం అందించారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మానం



**సంగారెడ్డి, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలంలోని ఉప్పర్‌పల్లి గ్రామంలో బీజేపీ అభ్యర్థి సంగమేష్ పాటిల్ సర్పంచ్‌గా, వార్డు సభ్యులుగా మహేష్, కుమార్, మత్తు అల్లూరులో సిహెచ్. మహిపాల్, వి. అనిల్ విజయం సాధించారు. వారిని ఎమ్మెల్సీ అంజి రెడ్డి సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి నివాసంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపూర్ ఉప సర్పంచిగా పంజాల క్రీష్మ



**గంగాధర, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గురువారం పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పూర్తయింది. సర్పంచ్‌గా గునుకొండ యశోద విజయం సాధించగా, ఉప సర్పంచ్ ఎన్నికలో 10వ వార్డు నుంచి ఏకగ్రీవంగా పంజాల క్రీష్మ (ప్రశాంత్ గౌడ్ సతీమణి)ను ఎన్నుకున్నారు.క్రీష్మ ఎన్నిక పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై కఠిన చర్యలు




**కరీంనగర్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ప్రలోభాలు, బెదిరింపులు, హింసాత్మక చర్యలకు పాల్పడితే వెంటనే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.కమీషనరేట్ పరిధిలో ఇప్పటికే 15కి పైగా కేసులు నమోదయ్యాయి. నిషేధాజ్ఞల ఉల్లంఘన, ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీ, ప్రచారం గడువు దాటినా కరపత్రాల పంపిణీ, సోషల్ మీడియాలో మాక్ పోల్స్, అభ్యర్థులపై దుష్ప్రచారం వంటి ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరగడానికి ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీసులకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## అయ్యప్ప నామస్మరణలతో మార్మోగిన ఆరట్టు ఉత్సవం



**నిజామాబాద్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నిజామాబాద్ నగరంలో అయ్యప్ప స్వాముల బృందం ఆధ్వర్యంలో పంభా ఆరట్టు మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. అయ్యప్ప ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు రఘునాథ చెరువులో ముగిసింది. అయ్యప్ప నామస్మరణలతో నగరం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని కొబ్బరికాయ కొట్టి రథాన్ని ప్రారంభించారు. అనంతరం రఘునాథ చెరువులో అయ్యప్ప విగ్రహానికి అభిషేకాలు, స్నాన కార్యక్రమాలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తుల కోసం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే స్వయంగా స్వాములకు ఆహారం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.పూజా కార్యక్రమాలు పూర్తైన అనంతరం విగ్రహాన్ని తిరిగి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువెళ్లి, సాయంత్రం పడిపూజ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భజనలతో భక్తి పారవశ్యాన్ని చాటారు. కార్యక్రమం శాంతియుతంగా విజయవంతంగా ముగిసింది.

# అమ్రాబాద్ పంచాయితీ సభ్యులకు సన్మానం



**అమ్రాబాద్, డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అమ్రాబాద్ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున నలుగురు వార్డ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట మాజీ శాసనసభ్యుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు గువ్వల బాలరాజు ప్రత్యేకంగా పాల్గొని వార్డుల సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సోలంకి శ్రీనివాస్, నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగిశెట్టి నాగరాజు, అమ్రాబాద్ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు శ్రీను నాయక్, చందులాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులు చిగుర్ల నాగమ్మ, ఎలిజాల శిరీష, రాట్లావత్ మహేష్ నాయక్, టేకులపల్లి రజితకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధైర్యంగా ఓటేయండి

## -సీఐ గంగాధర్





**కడ్తాల్, డిసెంబర్ 13 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: గ్రామ పంచాయతీ ఎలక్షన్లలో భాగంగా గ్రామ ఓటర్లు అందరూ ప్రశాంతంగా, ధైర్యంగా ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ గంగాధర్ తెలిపారు. శనివారం కడ్తాల్ మండలం చల్లంపల్లి, సాలార్ పూర్ , వంపుగూడ గ్రామాలలో కడ్తాల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో ఎస్సైలు వరప్రసాద్, చంద్రశేఖర్ మరియు పోలీస్ స్టేషన్ స్టాఫ్ మొత్తం అందరు కలిసి పోలీసు కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. ప్రజలందరు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని సూచించారు. అదే విదంగా, డీసీపీ రాజేష్, ఏసీపీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందో బస్తూ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో పూజలు



**కడ్తాల్, డిసెంబర్ 13 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కడ్తాల్ మండల పరిధిలోని అనుమాస్ పల్లి గ్రామంలో శనివారం శ్రీ రామేశ్వర వీరాంజనేయ స్వామ్మి్న స్వరస్వతి మాత క్షేత్రంలో మాజీ ర్తి ఆర్టీఐ కమిషనర్ ఆర్. దిలీప్ రెడ్డి, పర్యావరణ శాస్త్రవేత్త డా. ఉమా మహేశ్వర్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ శివప్రసాద్ రావు, ఎన్ ఐ ఎన్ సీనియర్ సైంటిస్ట్ డా. మహేశ్వర్, సత్యనారాయణ రెడ్డితో ఐదుగురు దంపతులు ఆలయ కమిటీ చైర్మన్ కోర్పోలు లీలా లక్ష్మారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో మహన్యాసం, రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రెండవ దఫా పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
## -మానకొండూర్, తిమ్మాపూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన

**కరీంనగర్, డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లాలో డిసెంబర్ 14న జరగనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.తిమ్మాపూర్ మండలానికి వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో, మానకొండూర్ మండలానికి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఈ కేంద్రాలను సందర్శించి ప్రతి కౌంటర్, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడి, ఎన్నికల సామాగ్రిని



చెక్‌లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని సూచించారు.ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఆమె సూచించారు.

# ఆర్టీసీ డీఎం గారు ఇటు చూడండి సార్.!

## -షాద్‌నగర్ -ఆమనగల్ రూట్‌లో బస్సులు పెంచాలి
## -లేకపోతే సిటీ బస్సు లకు అనుమతి ఇవ్వండి

**షాద్‌నగర్, డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్‌నగర్ నుండి కేశంపేట్, తలకొండపల్లి, ఆమనగల్ తదితర ప్రాంతాలకు ఉదయం వేళల్లో ప్రయాణించే ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు మరియు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ఉదయం ఆఫీస్ పనులు, పాఠశాలలు, కాలేజీలు, ఆసుపత్రులు తదితర అవసరాల కోసం ప్రజలు హడావిడిగా ప్రయాణం చేయాల్సి వస్తుండగా, ఈ రూట్‌లో బస్సుల సంఖ్య అత్యంత తక్కువగా ఉండటంతో పరిస్థితి దయనీయంగా మారింది.
బస్సులు తక్కువగా ఉండటంతో అవి పూర్తిగా నిండిపోతున్నాయి. ప్రయాణికులు అధికంగా ఉండటంతో డ్రైవర్లు కొన్ని చోట్ల బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆపిన బస్సుల్లోనూ ఎక్కేందుకు కాలు పెట్టే స్థలం కూడా లేకుండా కిక్కిరిసిన పరిస్థితి నెలకొంటోంది.
ఈ సమస్య వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సమయానికి




కార్యాలయాలకు చేరుకోలేకపోతున్నారు. అలాగే విద్యార్థులు, కూలీలు, వ్యాపార పనులపై వెళ్లే ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. రోజురోజుకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నా, బస్సుల సంఖ్య మాత్రం పెరగకపోవడం ప్రజలను నిరాశకు గురి చేస్తోంది. కాబట్టి ఆర్టీసీ ఉన్నతాధికారులు, ముఖ్యంగా డిపో మేనేజర్ గారు ఈ సమస్యపై తక్షణమే స్పందించి షాద్‌నగర్ నుండి కేశంపేట్, తలకొండపల్లి, ఆమనగల్ రూట్‌లలో ఉదయం వేళల్లో అదనపు బస్సులు నడపాలని ప్రజలు కోరుతున్నారు."లేకపోతే సిటీ బస్సు లకు మనుమతి ఇవ్వండి"..
ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్సుల సంఖ్య పెంచితే, ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడమే కాకుండా ఆర్టీసీకి ఆదాయం కూడా పెరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజల కష్టాలు గమనించి, సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉందని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆర్యవైశ్య సర్పంచులకు ఘన సన్మానం

**షాద్‌నగర్, డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కొత్తూరు మండలం గూడూరు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన ఉప్పల దయానంద్ గుప్తా, ఫరూక్‌నగర్ మండలం భీమారం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన ఎలుకుర్తి గీత వీరేశం గుప్తాలను ఘనంగా సన్మానించారు.పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పట్టణ అధ్యక్షుడు మలిపెద్ది శ్రీనివాస గుప్తా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజయం సాధించిన సర్పంచులను శాలువా, జ్ఞాపక చిహ్నాలతో సన్మానించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేసి సమాజంలో మంచి గుర్తింపు సాధించాలని, భవిష్యత్తులో మరిన్ని పదవులు ఆశించాలని సంఘ నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం షాద్‌నగర్ కార్యదర్శి గందే



శంకర్, కోశాధికారి పోల శశిధర్, మాజీ అధ్యక్షులు యంసాని శ్రీనివాస్, పెద్ది రామ్మోహన్, తాటి విజయ్ కుమార్, ఉప్పల శివ, దండు రామ్మోహన్, అవోపా రంగారెడ్డి జిల్లా సౌత్ శాఖ అధ్యక్షుడు తాటి రామచంద్రుడు, జిల్లా కార్యదర్శి జి బాల రాజేష్, కోశాధికారి గుడిపల్లి వెంకటరమణ, రాష్ట్ర శాఖ కార్యవర్గ సభ్యుడు పెండ్యాల జగదీశ్వర్, మహిళా విభాగం అధ్యక్షురాలు పెండ్యాల నీరజ, కార్యదర్శి తాటి సుమలత, వాసవి క్లబ్ అధ్యక్షుడు కల్వ మాణిక్యం, మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలతతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# 32వ డివిజన్ రహదారి ప్రజలకు నరకయాత్ర

**కరీంనగర్ డిసెంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మన 32వ డివిజన్‌లోని కోతి రాంపూర్ నుండి కట్టరాంపూర్ వెళ్లే రహదారి గుంతలతో నిండిపోయి ప్రజలకు నిత్యం నరకయాత్రను చూపిస్తోంది. ప్రతిరోజూ మున్సిపల్ తాగునీటి పైపులైన్ లీకేజీ కారణంగా రహదారి నీటితో నిండిపోతుండగా, వర్షపు నీరు మరియు అసంపూర్తిగా వదిలిన డ్రైనేజీ పనులు సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో రహదారిపై నడిచే పాదచారులు, ద్విచక్ర





వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు మున్సిపల్ కమిషనర్‌కి, అధికారులకు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, పార్టీ పెద్దలకు మొరపెట్టుకున్నా కానీ ఎటువంటి స్పందన కనబడడం లేదు. సమస్యను పరిష్కరించే వారు ఎవరూ ముందుకు రాకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతోంది.ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ కోదూరి రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు.

# డబుల్ బెడ్ రూమ్‌లు – దయ్యాల గదులుగా మారిన పేదల కలలు!






ప్రభుత్వాలు మారాయి...
పథకాల పేర్లు మారాయి ...
కానీ పేదవాడి బతుకు మాత్రం మారలేదని
డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిస్థితి మరోసారి రుజువు చేస్తోంది.
"ప్రతి ఒక్కరికి ఇల్లు" అన్న నినాదంతో ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ పథకం
నేడు వనపర్తి జిల్లాలోనే కాదు,
తెలంగాణ వ్యాప్తంగా
ప్రజల నిరాశకు ప్రతీకగా మారింది.

ఎక్కడో అర్ధాంతరంగా ఆగిపోయిన నిర్మాణాలు,
మరికొన్ని చోట్ల తాళాలు వేసిన ఇళ్లు,
ఇంకొన్ని ప్రాంతాల్లో
రాత్రి పడితే భయపెట్టేలా
ఖాళీగా నిలిచిపోయిన భవనాలుః
ఇవే నేడు పేదల కలల స్థితి.

### పదేళ్ల హామీలు... గుడిసెల్లోనే పేదలు

కొత్త రాష్ట్రం వచ్చిందని,
కొత్త పాలన వచ్చిందని
పేదలు ఆశపడ్డారు.
కానీ పదేళ్లు గడిచినా
ఇల్లు లేని కుటుంబాలు మాత్రం
ఇప్పటికీ టెంట్ హౌస్‌ల్లో,
గుడిసెల్లోనే జీవనం కొనసాగిస్తున్నాయి.

డబుల్ బెడ్ రూమ్ హామీ
పేదలకు ఆశగా కాదు,
కాలం గడిపే నినాదంగా మిగిలిపోయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### లబ్ధిదారుల ఎంపికే అసలు వివాదం

నిజంగా ఇల్లు అవసరమైన నిరుపేదలను పక్కన పెట్టి,
రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయినవారికి,
లేదా రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఉన్నవారికి
డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఇలా లబ్ధి పొందిన కొందరు
ఆ ఇళ్లలో నివసించకుండా
లగ్జరీ ఇళ్లలో జీవిస్తూ,
ప్రభుత్వం పేదల కోసం కట్టించిన ఇళ్లను
మళ్లీ నిజమైన నిరుపేదలకే అద్దెకిచ్చే పరిస్థితి ఏర్పడిందన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

## డబుల్ బెడ్ రూమ్ - ఎవరి కోసం?




ప్రభుత్వ లెక్కల ప్రకారం
వేల కోట్లతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు
నిజంగా ఇల్లు లేని నిరుపేదలకు చేరాయా?
లేదా రాజకీయ పరిచయాలు ఉన్నవారికే పరిమితమయ్యాయా?

ఇళ్లలో నివసించకుండా
లగ్జరీ ఇళ్లలో ఉంటూ
ఈ ప్రభుత్వ ఇళ్లను
మళ్లీ పేదలకే అద్దెకిచ్చే పరిస్థితి
సంక్షేమ పథకాల అమలుపై
గంభీర ప్రశ్నలు లేవనెత్తుతోంది.
ఈ అంశంపై జిల్లా యంత్రాంగం స్పందించాల్సిన అవసరం ఉందని పౌర సంఘాలు కోరుతున్నాయి.

ఇది
సంక్షేమ పథకాల ఉద్దేశాన్నే ప్రశ్నార్థకంగా మార్చుతూ,
"పేదలకు ఇళ్లు" అన్న నినాదం
రాజకీయ లబ్ధికి మాత్రమే పరిమితమైందన్న భావనకు బలం చేకూరుస్తోంది.

### ఇందిరమ్మ ఇళ్లు - పేదలకు నిబంధనల ఉచ్చు

ప్రభుత్వం మారిన తర్వాత
ఇందిరమ్మ ఇళ్ల పేరుతో
ఇల్లు కట్టాలంటే
"ప్రభుత్వ మోడల్‌లోనే కట్టాలి" అనే షరతులు విధించారు.

కొలతల్లో చిన్న తేడా వచ్చినా
నిర్మాణానికి డబ్బులు ఇవ్వబోమని
అధికారులు స్పష్టం చేయడంతో
ఇల్లు లేని పేదలు అయోమయంలో పడ్డారు.

ఇన్నేళ్లు ఇల్లు లేక నలిగిపోయినవాడు
ఇప్పుడు కూడా
ఫైళ్ల మధ్య నలిగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది.

### 70 ఏళ్ల స్వాతంత్ర్యం... ఇంకా ఇల్లు లేని బతుకు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి
70 ఏళ్లు దాటినా
గ్రామీణ ప్రాంతాల్లోనూ,
పట్టణాల స్లమ్‌ల్లోనూ
ఇప్పటికీ సొంత ఇల్లు లేని కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయి.

రేషన్ కార్డులు ఉన్నాయి.
ఓటు హక్కు ఉంది.
కానీ సొంత ఇల్లు మాత్రం లేదు.

దేశదిమ్మరుల్లా తిరిగే
గంగిరెద్దులవాళ్లు,
దొమ్మరులు,
జంగాలవారు వంటి వృత్తిజీవులు
ఇప్పటికీ వ్యవస్థ అంచుల్లోనే బతుకుతున్నారు.

### నాయకులు ఎదిగారు... పేదలు మాత్రం కాదు

ఈ వర్గాల నుంచే
కొంతమంది నాయకులుగా ఎదిగారు.
కానీ ఎదిగింది వారు మాత్రమే.
వారి బంధువులు,
వారి సన్నిహితులు మాత్రమే.

తమ కమ్యూనిటీలో
కిందిస్థాయి వారిని గుర్తించిన దాఖలాలు
చాలా అరుదుగా కనిపిస్తున్నాయి.

### ప్రజాసేవా? పార్టీ సేవా?

ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో
రాజకీయాల్లోకి వచ్చామని చెప్పే నాయకులు
నేడు పార్టీ పెద్దల చుట్టూ తిరుగుతూ
పదవులను వ్యక్తిగత ప్రయోజనాలకే వాడుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.



దీంతో ప్రజలకు ఒరిగింది ఏమీలేదని
సామాన్యులు ప్రశ్నిస్తున్నారు.

### విద్య, వైద్యం - సామాన్యుడికి దూరం

కాలుష్యాలు పెరుగుతున్నాయి.
కరోనా లాంటి వ్యాధులు దాడి చేశాయి.
ఇప్పుడు క్యాన్సర్
మహమ్మారిలా మారుతోంది.

వైద్యం అభివృద్ధి చెందినా
సామాన్యుడికి మాత్రం
అది అందుబాటులో లేకుండా మారింది.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోతుంటే,
యూనివర్సిటీల్లోజి
డబ్బు కట్టలతోనే సీట్లు అన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఇదేనా ప్రజాస్వామ్యం?

రాజ్యాంగం సమానత్వాన్ని బోధిస్తున్నా
అమలులో మాత్రం
పేదవాడికి న్యాయం దక్కడం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.
ఇది రాజకీయ కథ కాదు.
ఇది పేదవాడి నిత్యజీవితం.

వ్యాసకర్త
గంగవరం రామకృష్ణారెడ్డి
(వనపర్తి)

# స్పానర్ గుర్తుకు ఓటు హీరాలాల్ గెలుపు చరిత్రకు మలుపు.....

**-గ్రామస్తుల ఐక్యతతో భారీ గెలుపు దిశ గా హీరాలాల్....**
**-స్పానర్ తో గ్రామ సమస్యలను రిపేర్ చేస్తా....**

**కారేపల్లి డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ హిరాలాల్ గెలుపు దిశగా ప్రయాణిస్తూ ప్రజల మద్దతును చోరగట్టుకొని విస్తృతంగా ప్రచారం చేస్తూ హిరాలాల్ గెలుపు చరిత్రకు మలుపు అనే నినాదంతో ప్రచారం జోరుగా కొనసాగుతుంది. అలాగే గ్రామస్తులు సైతం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు తన ప్రధాన అనుచరుడిగా



కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న హీరాలాల్ నాయక్ ను గ్రామస్తులు ఐక్యరాగంతో ఏకమై జోరుగా ప్రచారం నిర్వహిస్తూ స్పానర్ గుర్తుపై ఓటు వేసి అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ఓటర్లను కోరుతున్నారు. కష్ట పడి పనిచేసే ప్రతివారికీ చిహ్నంగా స్పానర్ ఉపయోగపడలాడుతుంది అలాగే గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామా సమస్యలకు కావాల్సిన రిపేర్లను చేయడానికి స్పానర్ గుర్తుతో మీ ముందుకు వస్తున్నా నన్ను అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని గెలిపిస్తే గ్రామంలో ఉచిత మినరల్ వాటర్ అలాగే రోడ్లు ప్రజలకు కావాల్సిన పనులను ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తానని అలాగే మీ కష్ట కాలాలలో మీకు అండగా ఉంటాననీ నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

**దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

# ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన

**భారత్‌పై 50శాతం సుంకాలపై ఆగ్రహం**




**వాషింగ్టన్, డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎత్తుగడను హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు వ్యతిరేకించారు. ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా వాళ్లు తీర్మానం చేశారు. ఇండియాపై అదనపు సుంకాన్ని విధించడం అక్రమం అని పేర్కొన్నారు. అమెరికా వర్కర్లు, వినియోగదారులు, ద్వైపాక్షిక సంబంధాలకు ఇది హానికరమైందని ఆ ముగ్గురు చట్టసభ ప్రతినిధులు ఆరోపించారు. డిబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను వినియోగించి భారత్‌తో పాటు బ్రెజిల్ దేశాలపై విధించిన అదనపు సుంకాలను ఎత్తవేయాలని చట్టసభ ప్రతినిధులు తమ తీర్మానంలో కోరారు. భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారని, దాన్ని ఎత్తివేయాలని కోరుతూ చట్టసభప్రతినిధులు తమ తీర్మానంలో డిమాండ్ చేశారు.సాంస్కృతికపరంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత ముఖ్యమైన భాగస్వామి అని, అక్రమంగా టారీఫ్‌లు విధించడం అంటే నార్త్ టెక్సాస్ ప్రజలపై భారం మోపడమే అని కాంగ్రెస్ నేత మార్క్ వీసే అన్నారు. టారిఫ్‌ల వల్ల సరఫరా క్రమం దెబ్బతింటుందని,అమెరికా వర్కర్లకు హాని కలుగుతుందని, వినియోగదారుల ఖర్చులు పెరుగుతాయని ప్రతినిధి కృష్ణమూర్తి తెలిపారు.

# అమరులకు నివాళులర్పించిన మోడీ, రాహుల్



**న్యూఢిల్లీ డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
డిసెంబర్ 13, 2001వ సంవత్సరంలో పార్లమెంటుపై దాడి జరిగింది. ఈ దాడిలో ఒకరు సెక్యూరిటీ సిబ్బంది, ఒక పౌరుడితో సహా 14 మంది మృతి చెందారు. ఈ మృతులకు నేడు పార్లమెంటు భవనంలో ప్రధాని మోడీ, ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుతో పాటు పలవురు సీనియర్ పార్లమెంటు సభ్యులు కూడా నివాళులర్పించారు. కాగా, 2001లో డిసెంబర్ 13న లష్కరే తోయిబా (ఎల్ఇటి), జైషే మహ్మద్ (జెఎం) ఉగ్రవాద సంస్థలకు చెందిన ఐదుగురు భారీ ఆయుధాలతో పార్లమెంట్ క్లాంప్లెక్స్‌లో చొరబడి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 14 మంది మృతి చెందారు.

# సముద్రంలో కనుమరుగవుతున్న దేశం..

**అక్కడి పౌరులకు ఆశ్రయం కల్పిస్తున్న ఆస్ట్రేలియా..!**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వాతావరణ మార్పుల కారణంగా ఒక దేశం నెమ్మదిగా సముద్రంలో కనుమరుగై పోతున్నది. పొరుగున ఉన్న మరో దేశం అక్కడి ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇస్తూ అండగా నిలుస్తున్నది. ఇక్కడ కనుమరుగై కలవరపెడుతున్న దేశం తువాలు కాగా, తువాలు పౌరులకు ఆశ్రయం కల్పిస్తున్న దేశం ఆస్ట్రేలియా . గతంలో రెండు దేశాల మధ్య కుదిరిన చరిత్రాత్మక ఒప్పందం కింద, తువాలు నుంచి తొలి వలసదారుల బ ృందం ఈ వారం ఆస్ట్రేలియాలో అడుగుపెట్టింది.వాతావరణ మార్పులవల్ల ముంపునకు గురవుతున్న తమ పౌరులకు 'గౌరవప్రదమైన వలస' అవకాశం కల్పించాలని తువాలు చేసిన విజ్ఞప్తి మేరకు 2023లో ఆస్ట్రేలియాతో ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం.. తువాలు పౌరులకు ఆస్ట్రేలియా ప్రత్యేక వీసాలు జారీ చేస్తున్నది. ఆ వీసా ద్వారా వారు ఆస్ట్రేలియాలో నివసించవచ్చు, చదువుకోవచ్చు, పని చేసుకోవచ్చు. అర్హత సాధించిన వారికి ఆస్ట్రేలియా పౌరసత్వం కూడా లభిస్తుంది. అంతేగాక ఆస్ట్రేలియాలో అడుగుపెట్టిన వెంటనే తువాలు వలసదారులకు విద్య, వైద్య బీమా (మెడికేర్), ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయి. సుమారు 11 వేల జనాభా మాత్రమే ఉన్న తువాలు దేశం నుంచి ఈ ఏడాది జూన్‌లో వీసా దరఖాస్తులు ప్రారంభం కాగానే 3 వేల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. అయితే తువాలులో మేధోవలసను నివారించేందుకు ఏటా కేవలం 280 మందికి మాత్రమే వీసాలు జారీ చేయాలని నిర్ణయించారు. ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రమవుతున్న వేళ తువాలు పౌరులకు ఆస్ట్రేలియాలో కొత్త జీవితం ప్రారంభించే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. మరోవైపు తమ దేశ సంస్కృతి, సంప్రదాయాలను ఎప్పటికీ మరిచిపోవద్దని వలస వెళ్తున్న పౌరులకు తువాలు ప్రధాని ఫెలెటి టియో సూచించారు.

# యుద్ధాలు గెలువడానికి మాటలు పనికిరావు

**సీడీఎస్ అనిల్ చౌహాన్**




**న్యూఢిల్లీ, డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాటలతో యుద్ధాలు గెలువలేమని, యుద్ధాలు గెలువడానికి మాటలు పనికిరావని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ పాకిస్థాన్ కు చురకలు వేశారు. స్పష్టమైన చర్యలతో మాత్రమే విజయం సాధ్యమని అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. శనివారం హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో సీడీఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రమశిక్షణ, ప్రణాళిక, వేగంగా కచ్చితమైన నిర?యాలను అమలుచేయడం ద్వారా అసలైన దృఢత్వం లభిస్తుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ తామే విజయం సాధించామంటూ ఆ దేశం ప్రకటనలు చేసుకుంటోందని విమర్శించారు. బలహీన వ్యవస్థల కారణంగా ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని, దానివల్ల తరచూ అభద్రత, ఘర్షణాత్మక పరిస్థితులు కనిపిస్తుంటాయని దాయాది దేశానికి కౌంటరిచ్చారు. భారతదేశానికి స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉన్నదని సీడీఎస్ అనిల్ చౌహాన్ చెప్పారు. సాయుధ దళాల నైపుణ్యం, ద ృఢమైన వ్యవస్థలు భారత్‌కు బలమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను భారత బలగాలు అందిపుచ్చుకుంటున్నాయని అన్నారు. కొత్తగా విధుల్లోకి చేరనున్న యువ అధికారులకు ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. అలాగే దేశ సేవకు తమ పిల్లలను అందించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.దుందిగల్ అకాడమీలో క్యాడెట్లకు అత్యుత్తమ శిక్షణ అందిందని సీడీఎస్ అన్నారు. విధిలో నిర్లక్ష్యం పనికిరాదని, ఎవరు చేసే తప్పులకు వారే బాధ్యులు అవుతారని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతూనే ఉంటుందని,

# భారత్, చైనా సంబంధాల్లో సానుకూల పురోగతి

**బీజింగ్‌లో ఉభయ దేశాలు చర్చలు**



**బీజింగ్ డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చైనా, భారత్ సంబంధాల్లో సానుకూల పురోగతి నెలకొందని ఉభయ పక్షాలు పేర్కొన్నాయి. ఇరు దేశాల విదేశాంగ శాఖల సీనియర్ అధికారులు బీజింగ్‌లో తాజాగా చర్చలు జరిపారు. ఆగస్టు మాసంలో ప్రధాని మోడీ, చైనా నేత జిన్‌పింగ్‌లు సమావేశమైన నేపథ్యంలో ఈ చర్చలు చోటు చేసుకున్నాయి. వారి సమావేశంలో కుదిరిన కీలకమైన ఉమ్మడి అవగాహనలను పూర్తి స్థాయిలో అమలుపరచడానికి ఇరు పక్షాలు నిబద్ధతను ప్రకటించాయి. తూర్పు ఆసియా విదేశాంగ శాఖ జాయింట్ కార్యదర్శి సుజిత్ ఘోష్, చైనా విదేశాంగ శాఖలో ఆసియా వ్యవహారాల విభాగ డైరెక్టర్ జనరల్ లియూ జిన్‌సంగ్‌లు గురువారం చర్చలు జరిపారని చైనా విదేశాంగ శాఖ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది. ఈ చర్చలు నిర్మాణాత్మకమైనవి, ముందుచూపుతో కూడినవని భారత విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. రాబోయే సంవత్సరంలో ఉభయ పక్షాల మధ్య జరగాల్సిన కార్యకలాపాలు, పరస్పర మార్పిడులపై కూడా చర్చించారని తెలిపింది. ఇరు దేశాల నేతల వ్యూహాత్మక మార్గనిర్దేశం ప్రాముఖ్యతను ఉభయ పక్షాలు ప్రముఖంగా పేర్కొన్నాయని ఆ ప్రకటన పేర్కొంది. ద్వైపాక్షిక సంబంధాలను సుస్థిరీకరించడంలో, తిరిగి నిర్మించడంలో పురోగతిని సానుకూలంగా సమీక్షించారని పేర్కొంది. ఎగుమతుల నియంత్రణకు సంబంధించిన అపరిష్క ృత అంశాలను సత్వరమే పరిష్కరించాల్సిన అవసరాన్ని భారత వర్గం నొక్కి చెప్పిందని విదేశాంగ శాఖ పేర్కొంది. పరస్పర ప్రయోజ నాలు కలిగిన ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలను

# రఖైన్ ఆసుపత్రిపై మయన్మార్ సైన్యం వైమానిక దాడి

**-30 మందికిపైగా మృతి**



**మయన్మార్ డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మయన్మార్ సైన్యం శనివారం పశ్చిమ రాష్ట్రమైన రఖైన్‌లోని ఒక ఆసుపత్రిపై వైమానిక దాడి చేసింది. ఈ దాడిలో రోగులు, మెడికల్ వర్కర్స్, పిల్లలతో సహా 30 మంది చనిపోయారని స్థానిక మీడియా వెల్లడించింది. 2021లో రఖైన్‌లోని ఆసుపత్రిని సాయుధ గ్రూపులు స్వాధీనం చేసుకున్న తర్వాత ఈ ఆసుపత్రిని తమ స్థావరంగా ఉపయోగించుకుంటున్నాయని మయన్మార్ సైనిక సమాచార కార్యాలయం తెలిపింది.కాగా, డిసెంబర్ 10న అరకాన్ అర్మ అనే సాయుధ గ్రూపు మ్రౌక్ యు టౌన్‌షిప్‌లోని జనరల్ ఆసుపత్రిపై ఆర్మీ జెట్ ద్వారా రెండు బాంబులను పడవేసింది. ఈ దాడిలో ఆసుపత్రి భవనం పూర్తిగా ధ్వంసమైంది. ఈ వైమానిక దాడిలో రోగులు, వైద్య సిబ్బందితోసహా 34 మంది మ ృతి చెందారు. దాదాపు 80 మంది గాయపడ్డారు అని రఖైన్‌లోని రెస్క్యూ సర్వీసెస్‌కు చెందిన ఓ సీనియార్ అధికారి మీడియాకు వెల్లడించారు. ఈ దాడి తర్వాత మయన్మార్ సైన్యం ఉగ్రవాద నిరోధక చర్యల్లో భాగంగా ఈ ఆపరేషన్‌ని చేపట్టింది. రఖైన్‌లోని సాయుధ గ్రూపుల స్థావరంగా ఉన్న ఆసుపత్రిపై దాడికి పాల్పడింది.

# మెరుగుపడిన ఇండిగోకార్యకలాపాలు..

**రోజుకు 2 వేల విమానాల రాకపోకలు**




**న్యూఢిల్లీ, డిసెంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకున్నాయి. వరుసగా రెండోరోజు కూడా 2 వేలకుపైగా విమానాలను నడిపినట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. గత ఐదు రోజులుగా తమ కార్యకలాపాలు నిలకడగా కొనసాగుతున్నాయని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సవరించిన షెడ్యూల్ ప్రకారం రోజుకు 2 వేలకుపైగా విమానాలను నడుపుతున్నామని ఇండిగో తెలిపింది.సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తున్న మొత్తం 138 గమ్యస్థానాలకు విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయని, సమయపాలన కూడా సాధారణ స్థాయికి చేరిందని ఇండిగో పేర్కొంది. కాగా ఈ నెల ప్రారంభంలో ఇండిగో విమాన సర్వీసుల్లో తీవ్ర అంతరాయాలు ఏర్పడ్డాయి. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో వేల మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. డిసెంబర్ 8న 1,700కి పైగా విమానాలు నడిపిన ఇండిగో, ఆ సంఖ్యను క్రమంగా పెంచుకుంటూ వచ్చింది. డిసెంబర్ 12న 2,050కి పైగా విమానాలను ఆపరేట్ చేయగా కేవలం రెండు సర్వీసులు మాత్రమే సాంకేతిక కారణాలతో రద్దయ్యాయని కంపెనీ తెలిపింది. డిసెంబర్ 13న కూడా 2,050కి పైగా విమానాలు నడుపాలన్నా అంచనాలకు ఇండిగో చేరువైంది. కార్యకలాపాలలో వైఫల్యానికి గల కారణాలను విశ్లేషించడానికి 'చీఫ్ ఏవియేషన్ అడ్వైజర్స్ ఎల్ఎల్‌సీ' అనే స్వతంత్ర కన్సల్టెన్సీని నియమించినట్లు సంస్థ వెల్లడించింది.